చిత్తడి రోడ్డుపై నడిచేదెలా..

- అధ్వానంగా 50 ఫీట్ల రోడ్డు
- అడుగడుగునా గుంతలు
- డ్రెయినేజీ లేక రోడ్డుపైనే పారుతున్న మురుగు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు


నేరేడుచర్ల పట్టణంలో గుంతలమయంగా మారిన 50 ఫీట్ల రోడ్డు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని 2, 3, 10, 11వ వార్డుల పరిధిలో ఉన్న 50 ఫీట్ల రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో చినుకుపడితే రోడ్డు చిత్తడిగా మారుతుండటంతో ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రెయినేజీని కొంత దూరం మాత్రమే నిర్మించి వదిలివేయడంతో మురుగునీరు సక్రమంగా పారక ఖాళీ స్థలాల్లో నిల్వ ఉంటోంది. దీంతో దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు స్వైర విహారం చేస్తుండటంతో ప్రజలు డెంగ్యూ, మలేరియా జ్వరాల బారిన పడుతున్నారు. ఈ రోడ్డులో ఎస్సీ, బీసీ హాస్టళ్లతో పాటు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉండటంతో విద్యార్థులు బురదమయమైన రోడ్డుపై నడిచి వెళ్లలేక అవస్థలు పడుతున్నారు. అదే దారిలో ఆసరా పింఛన్ల కోసం వెళ్లే లబ్ధిదారులు, ఆలయానికి వెళ్లే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.

ఆక్రమణకు గురైనా..

అయితే ఈ రోడ్డు కొంతమేర ఆక్రమణకు గురైన పట్టించుకునే నాథుడే కరువయ్యారు. గతంలో 50 ఫీట్ల రోడ్డు పరిరక్షణ సమితి పేరుతో పలుమార్లు ఉద్యమాలు చేసి మున్సిపాలిటీ అధికారులు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన ఆక్రమణలను తొలగించలేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సీసీ రోడ్డు, డ్రెయినేజీ నిర్మిస్తే పాత నేరేడుచర్ల, విద్యానగర్ ప్రాంతాల నుంచి హుజూర్‌నగర్‌కు వెళ్లేందుకు సౌకర్యంగా ఉంటుందని స్థానిక ప్రజలు అంటున్నారు.

సీసీ రోడ్డు, డ్రెయినేజీ నిర్మించాలి



మున్సిపాలిటీలోని 50 ఫీట్ల రోడ్డుపై ప్రయాణం చేయాలంటే చాలా కష్టంగా ఉంది. రోడ్డు గుంతలమయంగా మారడంతో వర్షం పడితే బురదమయంగా మారుతోంది. కొందరు రోడ్డును ఆక్రమించుకొని అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపతున్నారు. రోడ్డుపై పడిన గుంతలను మట్టితో పూడ్చి సీసీ రోడ్డు, డ్రెయినేజీ నిర్మించాలి.

– మల్లికంటి సత్యనారాయణ, నేరేడుచర్ల

యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటాం



50 ఫీట్ల రోడ్డుపై ఏర్పడిన గుంతలను యుద్ధప్రాతిపదికన మట్టితో పూడ్చివేస్తాం. రోడ్డు విషయాన్ని మున్సిపల్ కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లి డ్రెయినేజీ, సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటా.

– శ్రీనివాస్‌రెడ్డి మున్సిపల్ కమిషనర్, నేరేడుచర్ల

కార్యకర్తల కుటుంబాలకు అండగా కాంగ్రెస్

- మాజీ ఎమ్మెల్యే పద్మావతి


హుజూర్‌నగర్ : బీమా చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతి

హుజూర్‌నగర్ : కార్యకర్తల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. హుజూర్‌నగర్‌లోని గోవిందపురంనకు చెందిన చుట్టుగుల్లా సల్లారావు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మరణించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపున మంజూరైన రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కును గురువారం ఆమె వారి ఇంటికి వెళ్లి అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, కౌన్సిలర్ కస్తాల శ్రవణ్‌కుమార్, నాయకులు యడవెల్లి వీరడబాబు, జి రాములు, యోహాన్, పుల్లయ్య, బెంజిమెన్, పున్నయ్య పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి సహకరిస్తా

కోదాడరూరల్ : మండలంలోని ఎర్రవరం శ్రీబాలఉగ్ర లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి తనవంతు సహకరిస్తానని మాజీ ఎమ్మెల్యే ఎన్.పద్మావతిరెడ్డి అన్నారు. గురువారం ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తక్కువ సమయంలో దేశంలో ప్రసిద్ధి చెందిన ఆలయాల్లో ఎర్రవరం లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఒకటిగా పేరొందడం ఈ ప్రాంతానికి వరమని ఆమె అన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.

జిల్లా సదస్సును విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్ : కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సూర్యాపేటలో శుక్రవారం (నేడు) నిర్వహించే ఐక్య కార్మిక సంఘాల జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లో మార్కెట్ యార్డ్ సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఐదు కనీస వేతనాల చట్టం జీఓలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సదస్సులో చర్చించనున్నట్లు చెప్పారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రం నాలుగు కోడ్‌లుగా మార్చివేస్తూ బడా పెట్టుబడిదారులకు అనుకూలంగా మారుస్తుందని, వాటిని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పానుగోతు గోపి, కొత్తపల్లి లక్ష్మయ్య, బెల్లంకొండ రామ్మూర్తి, దాసరి వెంకన్న, పండగ వెంకన్న, బాణావత్ సూర్యం, బాణావత్ భిక్షం, సైదా, కోటేశ్వరరావు, గోపి, వీరేష్, లింగం తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

మునగాల : మండలంలో కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన 18- 59 మధ్య వయస్సు గల రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి బి.అనిల్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 18లోగా తమ పట్టాదారు పాస్ పుస్తకంతో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి రైతు బీమా పథకంలో తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.

రేపు సర్వసభ్య సమావేశం

మునగాల : మునగాల మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ ఎలక బిందు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఎస్.భూపాల్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ మూడు నెలల నివేదికతో హాజరు కావాలన్నారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు హాజరు కావాలని కోరారు.

ఎమ్మెల్యే సైదిరెడ్డి పరామర్శ


మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ మాజీ జెడ్పీటీసీ చావా కిరణ్మయి తల్లి అరిబండి సీతమ్మ మృతదేహాన్ని గురువారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సందర్శించారు. మృతదేహంపై పూలమాలలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో సీమంతాలు


గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న సర్పంచ్ శిరీష, తదితరులు

హుజూర్‌నగర్‌రూరల్ : గర్భిణులు, బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి సూచించారు. గురువారం మండల పరిధిలోని వేపలసింగారంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు నిర్వహించిన సీమంతాల కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్ భాగ్యమ్మ, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

స్థల దాతకు సన్మానం


కృష్ణారెడ్డి- సంధ్య దంపతులను సన్మానిస్తున్న రిటైర్డు ఉద్యోగులు

నేరేడుచర్ల : రిటైర్డు ఉద్యోగుల భవన నిర్మాణానికి 121 గజాల స్థలాన్ని విరాళంగా ఇవ్వడం అభినందనీయమని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు అన్నారు. గురువారం నేరేడుచర్లలో స్థల దాత కొణతం కృష్ణారెడ్డి- సంధ్య దంపతులను విశ్రాంత ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, రిటైర్డు ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి పాతుగంటి సత్యనారాయణ, వీరభద్రరావు, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, రిటైర్డు ఉద్యోగులు రామస్వామి, లక్ష్మారెడ్డి, సుందరయ్య తదితరులు ఉన్నారు.

అనురాగ్‌లో క్యాంపస్ సెలక్షన్స్

అనంతగిరి : మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో హైదరాబాద్‌కు చెందిన ఎక్సెల్ ఆర్ ఎడ్యుటెక్ కంపెనీ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు జాబ్ సెలక్షన్ డ్రైవ్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ శివప్రసాద్ గురువారం తెలిపారు. కంపెనీ ప్రతినిధి అవినాష్ మాట్లాడుతూ.. కళాశాలలో నిర్వహించిన డ్రైవ్‌లో 300 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనగా వారికి రాత పరీక్షలు నిర్వహించి, అనంతరం ఇంటర్వ్యూల ద్వారా 20 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్, ఎంఎల్‌సీ పల్లా రాజేశ్వరరెడ్డి ఫోన్‌లో అభినందనలు తెలిపారు. విభాగాల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

హుజూర్‌నగర్‌రూరల్ : సీఎం సహాయ నిధి పథకం నిరుపేదలకు వరం అని సర్పంచ్ షేక్ సలీమారంజాన్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన లబ్ధిదారుడు మాడుగుల వెంకటప్పయ్యకు రూ.34 వేల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆమె అందజేశారు. ఆమె వెంట ఉప సర్పంచ్ శీలం ఆదెమ్మ, గండు సైదులు, బీఆర్‌ఎస్ పార్టీ మండల నాయకులు షేక్ అలీపాషా, నాగలింగం, ఆంజనేయులు, కుషల్, మిన్నయ్య, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

అడ్లూరు సర్పంచ్‌గా కందుకూరి తిరపయ్య

కోదాడరూరల్ : కోదాడ మండలంలోని అడ్లూరు సర్పంచ్‌గా కందుకూరి తిరపయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. అడ్లూరు గ్రామ సర్పంచ్ మృతి చెందడంతో ఉప సర్పంచ్‌గా ఉన్న వ్యక్తి సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. ఆయన సర్పంచ్‌గా కొనసాగడం ఇష్టం లేని వ్యతిరేకవర్గం ఆయనపై అవిశ్వాసం పెట్టగా అది నెగ్గడంతో ఆయనను ఉపసర్పంచ్ పదవి నుంచి తొలగించారు. తిగిరి వారం క్రితం ఉపసర్పంచ్ పదవి కోసం అధికారులు ఎన్నిక నిర్వహించగా తిరపయ్య గెలుపొందారు. దీంతో రాష్ట్ర పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం తిరపయ్యకు సర్పంచ్‌గా బాధ్యతలు ఇస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయన బాధ్యతలు స్వీరించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన వార్డు సభ్యులకు, గ్రామస్తులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

18న ఓపీఎస్ సాధన సంకల్ప రథయాత్ర


కోదాడరూరల్ : బీక్యాతండాలో రథయాత్ర పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

కోదాడరూరల్ : సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఈ నెల 18న కోదాడలో నిర్వహించ తలపెట్టిన ఓపీఎస్ సాధన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలని టీఎస్ సీపీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు కోరారు. గురువారం మండల పరిధిలోని గణపవరం, ఎర్రవరం, బీక్యాతండా పాఠశాలల్లో యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ముందే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి రాష్ట్రంలోని లక్ష 72 వేల మంది కుటుంబాలకు మేలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌యూ మండల అధ్యక్షుడు అంకులయ్య, పాఠశాలల హెచ్‌ఎంలు రాజు, భాస్కర్‌రావు, రవి, వీరాచారి ఉపాధ్యాయులు శ్రావణి, విజయకుమారి, సరిత, శ్రీనివాసరావు, గోపిరెడ్డి తదితరులు ఉన్నారు.

సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

నడిగూడెం : పాత పెన్షన్ సాధన కోసం నిర్వహించనున్న సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలని పలువురు సీపీఎస్ ఉద్యోగులు పిలుపునిచ్చారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో రథయాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర ఈ నెల 16న ప్రారంభమవుతుందని, ఈ నెల 18న సూర్యాపేట జిల్లాకు చేరుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ యం.శ్రీనివాసరావు, టైపిస్టు కాసీంబాబు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బాధితుడికి అండగా నిలిచిన గ్రామస్తులు


ఆర్థికసాయం అందజేస్తున్న ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు

అనంతగిరి : మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో అనారోగ్యానికి గురైన శీలం ఏడుకొండలు కుటుంబానికి గ్రామస్తుల సహకారంతో రూ.50 వేలను ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొంతకాలం క్రితం ఏడుకొండలుకు కామెర్లు కాగా కిడ్నీ పాడై పోయిందని, దీంతో డయాలసిస్ చేయించుకుంటూ ఇంటికే పరిమితమయ్యాడని, అతని కుటుంబాన్ని ఆదుకోవాలనే సంకల్పంతో గ్రామస్తులు ఆర్థికసాయం అందించారని తెలిపారు. కార్యక్రమంలో వెంపటి వెంకటేశ్వరరావు, గద్దె రఘు, బుర్ర చిన్నవెంకన్న, కొల్లు సుబ్బారావు, గద్దె రామారావు, రామాంజనేయులు, కంటు వేణు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామంలో విలాసకవి వెంకటరాజు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. గురువారం వెంకటరాజు దశదినకర్మ సందర్భంగా కోదాడ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పందిరి నాగిరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఎంఎస్ కళాశాల సీఈఓ ఎస్ఎస్‌రావు, దామెర రవి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

అంబులెన్స్ మంజూరు చేయాలని వినతి


మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న కృష్ణయ్య

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు ప్రత్యేక అంబులెన్స్ మంజూరు చేయాలని అమరగాని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అమరగాని కృష్ణయ్య గురువారం నడిగూడెంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. నడిగూడెం పరిసర ప్రాంతాలలోని ప్రజలకు 108 వాహనం లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్నారని మంత్రికి ఆయన వివరించారు.

ఈవీఎంలపై అవగాహన

మునగాల : మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురువారం రెవెన్యూ సిబ్బంది ఓటర్లకు ఈవీఎంలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ సంజీవరావు, వీఆర్ఏ గట్టు ఉపేందర్‌రావు, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం


యోగా సెంటర్‌ను ప్రారంభిస్తున్న సీఐ రామలింగారెడ్డి

హుజూర్‌నగర్ : ప్రతిరోజు యోగా చేయడంతో ఆరోగ్యంగా ఉండవచ్చని సీఐ రామలింగారెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని వాసవీ భవన్‌లో అనుష్టాన యోగా కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్యం కోసం ప్రతిరోజు ఒక గంట యోగా, వ్యాయామం చేయాలని సూచించారు. యోగాను జీవనశైలిలో ఒక భాగంగా అలవరచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ హరికృష్ణ, యోగా మాస్టర్ తమ్మర నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

మునగాల : మండలంలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ వేమూరి సత్యనారాయణ కుమారుడు పార్థీవ్ చౌదరి పుట్టినరోజు సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం నోటు పుస్తకాలు, పెన్నులు, పలకలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ ఇన్‌చార్జ్ ఉపసర్పంచ్ అల్లి పద్మ, విద్యా కమిటీ చైర్మన్ అలి వీరబాబు, ప్రధానోపాధ్యాయుడు వెంకటాచారి, గ్రామపెద్దలు చిన రామయ్య, లింగయ్య, పిచ్చయ్య పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం

మునగాల : రాష్ట్రంలో ఎన్నికలకు ముందు బీఆర్‌ఎస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మండవ చంద్రయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందిస్తామని చెప్పి క్షేత్రస్థాయిలో అమలు చేయడం లేదని ఆరోపించారు. పీసీసీ అధ్యక్షుడు రేవంతరెడ్డి విద్యుత్ సరఫరాపై మాట్లాడిన మాటలను వక్రీకరించి సబ్‌స్టేషన్ల ముందు ఆయన దిష్టిబొమ్మ దహనం చేయడం హేయమైన చర్య అని అన్నారు. రానున్న ఎన్నికలలో బీఆర్‌ఎస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు.

రైతుల బాధలు తెలిసిన వ్యక్తి సీఎం కేసీఆర్

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి


హుజూర్‌నగర్‌లో నిరసన తెలిపి మాట్లాడుతున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : రైతుల సాధకబాధలు తెలిసిన వ్యక్తి సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఉచిత కరెంట్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై గురువారం హుజూర్‌నగర్‌లోని అడ్డరోడ్డు వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు కపట విధానాలను బయట పెట్టుకున్నారన్నారు. తెలంగాణలో వ్యవసాయ విస్తీర్ణం, సాగునీరు, కరెంట్‌పై కాంగ్రెస్ నాయకులకు కనీస అవగాహన లేదని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు వ్యవసాయానికి 3 గంటల కరెంట్ చాలని చెప్పడం దుర్మార్గమన్నారు. వ్యవసాయం దండగ అని టీడీపీ నాయకులు అంటే వ్యవసాయాన్ని పండగ చేసి చూపించిన నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. దేశంలో రైతు ప్రభుత్వం అంటే కేసీఆర్ ప్రభుత్వమని తెలిపారు. పరిపాలనలో, సంక్షేమ పథకాల అమలులో దేశానికి చుక్కాని లాగా తెలంగాణ ఉందని చెప్పారు. రైతులకు, ప్రజలకు కాంగ్రెస్ కపట విధానాలను తెలియజేయడానికి ఈ నిరసనలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్, ఏఎంసీ చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్‌లు, డీసీసీబీ డైరెక్టర్‌లు, కౌన్సిలర్లు, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు, రైతు సమన్వయ సమితి సభ్యులు, బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు, మహిళలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రైతులకు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి


కోదాడఅర్బన్ : సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ ఆవుల రామారావు

కోదాడఅర్బన్ : వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ సరిపోతుందని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించడం చాలా బాధాకరమని, రేవంత్ తక్షణమే రైతులకు క్షమాపణ చెప్పాలని కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఆవుల రామారావు అన్నారు. గురువారం కోదాడలోని పీఏసీఎస్ కార్యాలయంలో రైతులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో వ్యవసాయం పండుగల మారడాన్ని చూసి కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని మండి పడ్డారు. రైతులకు మూడు పూటలా కరెంటు ఎందుకు అన్న పార్టీలు అధికారంలోకి వస్తే రైతుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో రైతులు ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు. సమావేశంలో డైరెక్టర్ సీతారామయ్య, రైతులు శివకుమార్, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

వెంకయ్యగౌడ్ మృతి బాధాకరం


వెంకయ్యగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మునగాల : మండలంలోని కలకోవ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు కాసాని మల్లయ్యగౌడ్ తండ్రి వెంకయ్యగౌడ్ మృతి బాధాకరమని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, కోదాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కన్మతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు. గురువారం వెంకయ్యగౌడ్ దశదినకర్మలో వారు పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కొణతం శ్రీనివాసరెడ్డి, బొలిశెట్టి నాగేంద్రబాబు, వనపర్తి లక్ష్మీనారాయణ, పెండెం వెంకటేశ్వర్లు, తిపిరిశెట్టి రాజు, సుంకరి శ్రీనివాస్, పత్తిపాక లక్ష్మీనారాయణ, తొండపు లింగయ్య, గుండు వీరయ్యగౌడ్ పాల్గొన్నారు.

హరిత కోదాడగా మార్చేందుకు ప్రజలు సహకరించాలి


మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష, నాయకులు

కోదాడ : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి కోదాడను హరితమయంగా చేయడానికి ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష కోరారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణ పరిధిలోని కొమరబండ వై జంక్షన్ వద్ద ఆమె మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజల మనుగడకు మొక్కలు ఎంతో అవసరమన్నారు. మున్సిపాలిటీ చేపట్టిన హరిత హారం కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వరరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకుడు వనపర్తి లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, తిపిరిశెట్టి సుశీల, రాజు, గుండపనేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

నేరేడుచర్ల : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్ పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. గురువారం నేరేడుచర్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, వైద్యాధికారి నాగిని, కౌన్సిలర్ తాళ్లూరి సాయి, నాయకులు మార్కెండేయ, సైదులు, సైదిరెడ్డి తదితరులు ఉన్నారు.

'పోడు' అన్యాయంపై విచారణ జరిపించాలి

హుజూర్‌నగర్ : నియోజకవర్గంలో పోడు రైతులకు జరిగిన అన్యాయంపై న్యాయ విచారణ జరిపించాలని టీపీసీసీ సభ్యుడు అల్లం ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో 6 వేల మంది పోడు రైతులు పట్టాల కోసం దరఖాస్తులు పెట్టుకుంటే అధికారులు కేవలం 80 మందికి మాత్రమే పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని చెప్పారు. వారిలో చాలా మంది రైతులకు ఒక్కొక్కరికి 3 గుంటలు, 6 గుంటలు, 10 గుంటలు ఇచ్చారని అవి ఇళ్ల పట్టాల, పోడు భూముల పట్టాలా అని ప్రశ్నించారు. చింతలపాలెం మండలంలోని ఒకరి పేరుమీద 1,385 ఎకరాల భూమి ధరణిలో ఎక్కిందని, దానిని ఒక వైపు ఫారెస్ట్ భూమి అని, మరొక వైపు పట్టాభూమి అని వివాదాన్ని సృష్టించి ఎన్నికల సమయంలో కోర్టు ద్వారా స్టే తెచ్చి స్వాహా చేసే పెద్ద కుట్ర జరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు సులవ చంద్రశేఖర్, హన్మంతరావు, గుండు నరేష్, కీత రమేష్, అశోక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమ్మెకు పలువురి మద్దతు


కోదాడరూరల్ : కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కోదాడరూరల్ : గ్రామ పంచాయతీ కార్మికుల కనీస డిమాండ్లను నెరవేర్చని అసమర్థ బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే ఎన్.పద్మావతిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ తరపున మద్దతు ప్రకటించి మాట్లాడారు. గ్రామాల్లో డ్రైనేజీ, వీధుల పరిశుభ్రతతో పాటు అనేక రకాల పనులను చేయించుకుంటున్న ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం అమలు చేయకపోవడం దారుణమన్నారు. జీపీ కార్మికులకు కనీస వేతనం రూ.19500 చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అర్హులైన వారిని రెగ్యులరైజ్ చేయాలని అన్నారు. వచ్చే ఎన్నిల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, రాగానే మీ సమస్యలను పరిష్కస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వంగవేటి రామారావు, సీఐటీయూ నాయకులు రాధాకృష్ణ, కార్మికులు లింగయ్య, ముత్తయ్య తదితరులు ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


నడిగూడెంలో పంచాయతీ కార్మికులకు మద్దతు తెలుపుతున్న బుర్రి శ్రీరాములు

నడిగూడెం : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు పందిరి నాగిరెడ్డి, ఎస్ఎస్‌రావు, బెల్లంకొండ సత్యనారాయణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి కార్మికుల వినతి

నడిగూడెం : గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని గురువారం నడిగూడెంలో సీపీఎం ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిలకు వినతి పత్రాలు అందజేశారు. సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ఉన్నారు.

కళ్లకు గంతలు కట్టుకొని నిరసన

గరిడేపల్లి : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. కార్మికుల సమ్మెకు ప్రజానాట్యమండలి, సీఐటీయూ నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేస్తామని చెప్పి నేటికీ ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి రాంబాబు, నెమ్మాది వెంకటేశ్వర్లు, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి బాదే నరసయ్య, ఆయా సంఘాల నాయకులు యాకుబ్, సత్యం, సైదులు, ఇసాక్, మౌలానా, గోపి, లింగమ్మ, కనకమ్మ, నాగమణి, నాగేంద్ర, వెంకన్న, తదితరులు ఉన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి కార్మికుల వినతి

మఠంపల్లి : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మె గురువారం ఎనిమిదవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా కార్మికులు డప్పుచప్పుళ్లతో ర్యాలీగా వెళ్లి అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్ రసమియా, యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇంటి రవి, మైసయ్య, ఉపాధ్యక్షుడు మోతీలాల్, మేడి దేవదానం, గురువారెడ్డి, వెంకటయ్య, దావీదు, సంతోషం తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : గ్రామ పంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ చేసున్న సమ్మెకు గురువారం సీపీఎం, బీఎస్పీ నాయకులు మద్దతు తెలిపారు. సీపీఎం నాయకుడు వేనేపల్లి వెంకటేశ్వర్లు, బీఎస్పీ నాయకులు పిల్లుట్ల శ్రీనివాస్, ఉపేందర్, కొండా ఉపేందర్, జీపీ కార్మికులు సంఘం అధ్యక్షుడు కట్టికోల శ్రీనివాస్‌రావు, కార్మికులు తిరగమళ్ల వెంకటేశ్వర్లు, ఉపేందర్, జాకీర్‌హుస్సేన్, తిరపయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.